# పెండింగ్ బకాయిలు చెల్లించాలి



- పార్ట్-బీ లో ఉన్న 30 వేల ఎకరాల
- భూ సమస్యను పరిష్కరించాలి
- వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

**మెదక్ టౌన్/మెదక్ ప్రతినిధి, మే 30 (సిరి న్యూస్) :**ఉపాధి హామీ పథకంలో భాగంగా పెండింగ్ లో ఉన్న కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఎఫ్ఎ పోస్టులను సీనియర్ మెట్లుగా పనిచేస్తున్న మెట్లను ఎఫ్ ఏ లుగా నియమించాలని, పార్టీ బీలో ఉన్న 3 వేల ఎకరాల భూ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గొప్పని పద్మ మాట్లాడు తూ.... ఫారెస్ట్ రెవెన్యూ మధ్యలో ఉన్న భూ సమస్యను పరిష్కరించాలన్నారు. పోడు పట్టాలు ఇవ్వాలని, గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను భూ భారతి పోర్టల్ రికార్డులో పొందుపరిచి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాస్తులో ఉన్న రైతులకు సర్వే చేసి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమవుతు న్నారన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గత 3 నెలలుగా ఉపాధి కూలీలకు కూలి డబ్బులు చెల్లించకపోవడం వలన ఉపాధి కూలీలు అప్పుల పాలవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు ఫిన్ కేర్, బంధన్, స్పందన, టాటా, డీసీబీఏయూ స్మాల్ బ్యాంకులకు పేదలు వెళుతున్నరని అసహనం వ్యక్తం చేశారు. వారం వారం అప్పులు తెచ్చుకొని కుటుంబాల అవసరాలు, ఖర్చులు కోసం వాడుకుంటున్నారనీ, పనులు లేక పేదలు వార వారం బ్యాంకుల కు డబ్బులు కట్టలేక పోవడం వల్ల బ్యాంకు వారు ఒత్తిళ్లకు గురిచేస్తున్నారని వాపోయా రు. జిల్లాలో 293 గ్రామాల్లో ఎఫ్ఎ పోస్టులు ఖాళీగా ఉన్నా ఎందుకు అధికారులు భర్తీ చేయడం లేదని మండి పడ్డారు. ఖాళీగా ఉన్న గ్రామాలలో సీనియర్ మెట్లు ఉపాధి హామీ పనులు కూలీ లతో ఎఫ్.ఏలు చేయవల సిన పనులు మాస్ట ర్ ప్రింట్ మెజర్మెంట్స్ ఫోటోలు డౌన్లోడ్, జాబ్ కార్డు నెంబర్లతో కూలీలకు కూలి వేస్తూ రోజువారి గా పని ప్రదే శానికి తీసుకువెళ్లి తీసుకురావడం, కూలీలను ప్రమాదం నుండి కాపాడుకోవడం లాంటి పనులు చూసుకుంటున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఖాళీగా ఉన్న పోస్టు లను వెంటనే భర్త చేయాలన్నారు. గత ప్రభు త్వం భూ ప్రక్షాళన పేరుతో జిల్లాలో 3వేల ఎకరాల భూములను పార్ట్ బిలో పెట్టిన భూములన్నీ, ఫారెస్ట్ రెవెన్యూ మధ్య వివాదా స్పద భూములన్ని 17900 ఎకరాలు ఎస్సీ, ఎస్టీ పేదలవే ఉన్నాయని, సర్వే చేసి అర్హులైన వారికి పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలన్నారు. పేదలకు పట్టా పాస్ పుస్తకాలు రాకపోవడం వలన రైతు భరోసా, రైతు బీమా, పిఎం కిసాన్, బ్యాంకు రుణాలు లాంటిసౌకర్యాలు రైతులు కోల్పోతు న్నారన్నారు. దీంతో పేదలు అప్పుల పాలవుతు న్నారు. కాస్తులో ఉన్న వారికి పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని, ఉపాధి హామీ కూలీలకు 800 కూలీ పెంచాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోరంకల మల్లేశం, జిల్లా ఉపా ధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, నాయకులు శ్రీను, ప్రవీణ్, ఐలయ్య, లక్ష్మి, వినోద, పోచయ్య, డి. మల్లేశం, యాదగిరి, దేవదాస్ పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన మహోత్సవ ఆహ్వాన పత్రం అందజేసిన నాయకులు

**చేగుంట, మే 30 (సిరి న్యూస్) :**చేగుంట మండల్ పెద్దశివనూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణ ప్రతిష్టాపన మహోత్స వానికి ముఖ్య అతిథిగా రావాల్సిందిగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి గౌడ సంఘం,మరియు మండల ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ తాడేపు వెంగల్ రావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సయ్యద్ హుస్సాముద్దీన్, ఉపాధ్యక్షులు బోల్ల ప్రశాంత్, మాజీ సర్పంచ్ జగన్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జీడిపల్లిలో సివిల్స్ రైట్స్ డే



**మనోహరాబాద్, మే 30 (సిరి న్యూస్) :**మండలంలోని జీడిపల్లి గ్రామంలో శుక్రవారం స్థానిక ఎస్సై సుభాష్ గౌడ్, ఆర్ ఐ దీక్షిత్ ఆధ్వర్యంలో సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఎవరిని కులం పేరుతో దూషించరా దని, హోటల్లో రెండు గ్లాసుల పద్ధతి నిర్వహించరాదని గ్రామస్తులకు వారు సూచించారు. దేవాలయాల ప్రవేశాలను అడ్డుకోకూడదని తెలిపారు. ఎవరైనా ఇలాంటి పద్ధతులు పాటిస్తే తమ దృష్టికి తేవాలని వారు వివరించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ కార్యదర్శి సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

**నర్సాపూర్, మే 29 (సిరి న్యూస్) :** 765డి జాతీయ రహదారి పై ద్విచక్ర వాహనం అదుపుతప్పి బాలుడు ధ్రువా న్స్ రెడ్డి (4 ) మృతి చెందడంతో కన్న కుమారుడు కళ్ళముందు చనిపోవడంతో తండ్రి వేదనను చూసి రోడ్డుపై వెళ్లే ప్రయాణికులను కంటతడి పెట్టా రు.. ఈ సంఘటన నర్సాపూర్ పట్టణం విద్యుత్ కార్యాలయం సమీపంలో జరిగింది వివరాలోకి వెళితే చందూరు గ్రామానికి చెందిన భార్య భర్తలు సంగన్నగారి రాంరెడ్డి, మాధవి కుమారుడు తో కలిసి గ్రామం నుండి ఉదయం ద్విచక్ర వాహనం పై హైదరాబాద్ కు బయలుదేరగా ఉదయం సుమారు 6 గంటల సమయంలో నర్సాపూర్ పట్టణంలో విద్యుత్ కార్యాలయం దగ్గర అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న రక్షక వలయంకు డీ కొట్టకొట్టడంతో ఘటన స్థలంలో బాలుడు మృతి చెందక రామ్ రెడ్డి స్వల్ప గాయాలు కాగా అతని భార్య మాధవి కి రెండు చేతులు విరిగిపోగ తలకు బలమైన గాయాలతో ఉండగా బంధువుల సహాయంతో మెరుగైన వైద్యం కోసం ఒక ప్రవేటు ఆసుపత్రి తరలించారు. మృతి చెందిన బాలుడిని పోస్ట్ మార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించడం జరిగిందని బాలుడి తాత యాదవ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఎస్ ఐ లింగం తెలిపారు.

# గురుపీఠం విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానం

- ఆహ్వానించిన ట్రస్టు సభ్యులు



**శివంపేట్, మే 30 (సిరి న్యూస్) :**గురుపీటం చారిటబుల్ ట్రస్ట్ గూడూర్ గ్రామం శివంపేట మండలం మెదక్ జిల్లా తెలంగాణలో మొట్టమొదటిసారిగా నిర్మించిన జగద్గురు దత్తాత్రేయ మహాస్వామి కలియుగ అవతార్ల, గురుపరంపర అద్భుత దేవాలయము ఆది వృక్షాల సహిత పంచవటి శ్రీ షిరిడి సాయిబాబా దేవా లయంలో జూన్ 3 నుండి 5 వరకు జరిగే దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట కార్యక్రమా నికి రావలసిందిగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావుని గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి, శివంపేట్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ కలిసి ఆహ్వానించడం జరిగినది. మైనంపల్లి హనుమంతరావు స్పందిస్తూ తప్పకుండా జూన్ 5న జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వస్తామని తెలియజేశారు.